
జాగరణ్‌లో ధూల్‌పేట నవరాత్రి ఉత్సవ సమితి ప్రతినిధులు

ఘనంగా మాతా రాణికా విశాల్ జాగరణ్


అయోధ్య మందిర ఆకారంలో కొలువుదీరిన మాతా మండపంలో పూజలు

జియాగూడ: ధూల్‌పేట్ నవరాత్రి ఉత్సవ సమితి ద్వారా 16వ వార్షికోత్సవ మాతా రాణికా విశాల్ జాగరణ్ కార్యక్రమం వైభవంగా జరిగింది. సమితి చైర్మన్ ఎం.శ్రీధర్‌బాబు, వైస్ చైర్మన్ కె.సత్యనారాయణ, అధ్యక్షులు టి.జితేందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణా, కోశాధికారి నిమేష్‌సింగ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రహీంపురా ప్లే గ్రౌండ్ భక్తులతో కిటకిటలాడింది. మాతా రాణికా విశాల్ జాగరణ్‌లో ప్రత్యేక ఆకర్షణగా మా శక్తి యువ మండల్ భాగ్యనగర్ ప్రముఖ గాయకులు ఠాకూర్ రవి సింగ్, సుశ్రీ సాక్షి చోప్రా, రాజన్‌కుమార్, వేషధారణలు మౌంటీ నటరాజన్ అండ్ టీం, లంగర్ ప్రసాద్, చెప్పన్ భోగ్, ట్వింకలింగ్ లైటింగ్, అఖండ జ్యోతి ఉంటాయన్నారు. ముఖ్యఅతిథులుగా సంఘ సేవకుడు గోవింద్‌రాఠి, కార్పొరేటర్లు లాల్‌సింగ్, శశికళాకృష్ణ, శంకర్ యాదవ్, పరమేశ్వరి సింగ్, నిర్మల నీలం గౌడ్, సలహాదారులు ఎం.మహేష్, పి.రవీందర్ సింగ్, ఠాకూర్ విపిన్‌రాజ్ సింగ్, ఉపాధ్యక్షులు సదానందం గుప్తా, రాజన్ కుమార్, సచిన్‌రాజ్ సింగ్, రోమీ ఆరోరా, పి.రంజిత్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్.సందీప్ సింగ్, రాజు కత్రి, సహా కార్యదర్శులు మనోజ్, నితిన్, సంతోష్, సతీష్‌కుమార్, సదాశివ, కార్యవర్గ సభ్యులు అశోక్‌బాబు, టి.ఆశీష్ రాజ్ సింగ్, అక్షయ సింగ్, శ్రీను, అనిల్, ఆనంద్‌కుమార్, ప్రభాకర్, పి.అభిషేక్ సింగ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గోషామహల్ అభివృద్ధి


కొల్ల ప్రదీప్‌రాజ్‌ను సత్కరిస్తున్న ధినేష్, సలీమ్ తదితరులు

అబిడ్స్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే గోషామహల్ నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని బేగంబజార్ డివిజన్ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కొల్ల ప్రదీప్‌రాజ్ పేర్కొన్నారు. పదేళ్లపాటు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కోట్లది రూపాయాల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచినా కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని ఆయన అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుందన్నారు. నియోజకవర్గానికి చెందిన బీఆర్‌ఎస్ నేతలు ధినేష్, సలీమ్, పంకజ్ లకోటియ, అమీర్, విజయ్‌లు ఆయనను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వైష్ణవి సింగ్‌కు స్వర్ణ పతకం


స్వర్ణపతకం అందుకుంటున్న వైష్ణవి సింగ్

జియాగూడ: 68వ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ మహిళా చాంపియన్‌షిప్ తెలంగాణ అండర్–14 కుస్తీ పోటీలు ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు మహబూబ్‌నగర్, నారాయణపేట్‌లో జరుగగా షాహినాయత్‌గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కె.వైష్ణవి సింగ్ కుస్తీ పోటీలలో రెండవ సారి కూడా స్వర్ణపతకం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా వైష్ణవి సింగ్ మాట్లాడుతూ..తన గెలుపులకు సహకరించిన వ్యక్తిగత ధూల్‌పేట్ మినిస్టేడియంలో కోచ్ దేవిసింగ్ పహిల్వాన్ నేతృత్వంలో శిక్షణ పొందగా తండ్రి కె.దుర్గేష్ సింగ్, స్కూల్ ప్రిన్సిపల్ రాజేష్‌గౌడ్ సహకారం ఎంతో ఉందని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా షాహినాయత్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ గౌడ్ మాట్లాడుతూ..యువతులు కుస్తీ పోటీల్లో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు


పనులను పరిశీలిస్తున్న ఆలే జితేంద్ర, నాయకులు

గౌలిపురా: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని గౌలిపురా మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర అన్నారు. ఛత్రినాక వద్ద తాగునీటి పైప్‌లైన్ వాల్వ్ పాడవడంతో జలమండలి అధికారులు మరమ్మతు పనులను చేపడుతున్నారు. ఈ పనులను ఆదివారం ఆలే జితేంద్ర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ మరమ్మతుల కారణంగా అంబికానగర్, హనుమాన్ నగర్–1, 2, 3, దానయ్యనగర్, పటేల్‌నగర్, సరస్వతీనగర్, అచ్చయ్యనగర్, వివేకనందనగర్ బస్తీవాసులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆలే జితేంద్ర జలమండలి సీజీఎం, జీఎంల దృష్టికి తీసుకెళ్లి నూతన వాల్వ్‌ను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకున్నారు. అలియాబాద్ జలమండలి మేనేజర్ ముఖరం, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు జి.రఘుకాంత్, జలమండలి అధికారులు రవి, సర్వేశ్వర్ పాల్గొన్నారు.

సన్మానం

గోల్కొండ: నిస్వార్థంగా సమాజ సేవ చేసే వారికి ఎప్పుడు సమాజంలో గౌరవం ఉంటుందని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఇస్మాయిల్ అన్నారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వారు తెలంగాణ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మహ్మద్ నజీబ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రకటించిన సందర్భంగా ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా నిరుపేదలకు అండగా ఉంటూ వారికి సేవలు అందిస్తూ మహ్మద్ నజీబ్ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో మహ్మద్ తౌఫిక్, ఖాలేద్ అలీఖాన్, సయ్యదాసాదియా, ఫహాద్, మజీద్, హసీద్, షేబాజ్, అఖీల్ తదితరులున్నారు.


మహ్మద్ నజీబ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



గుడిమల్కాపూర్ పూలే చౌరస్తా వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

గోల్కొండ: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుడు, మాజీ కార్పొరేటర్ సి.ఉదయ్‌కుమార్ అన్నారు. బీజేపీ గోల్కొండ జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం గుడిమల్కాపూర్ పూలే చౌరస్తా వద్ద బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనలో దేశం ఎంతగానో అభివృద్ధి చెంది అగ్రదేశాల సరసన నిలిచిందన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్, రాధాకిషన్‌యాదవ్, డిజ్వర్‌సింగ్, సుధాకర్‌యాదవ్, ప్రభు పూజారి తదితరులున్నారు.

అక్రమంగా బాణాసంచా నిల్వ చేసిన ఇంటిపై పోలీసుల దాడి

డబీర్‌పురా: దసరా, దీపావళి పండుగను పురస్కరించుకొని అక్రమంగా బాణా సంచా నిల్వ చేసిన ఓ ఇంటిపై సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మీర్‌చౌక్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.1.50 లక్షల విలువ చేసే వివిధ రకాల బాణా సంచాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మీర్‌చౌక్ ఆలిజాకోట్లా ప్రాంతానికి చెందిన శివ కుమార్ గోయల్ (45) వాటర్ ప్లాంట్ వ్యాపారంతో పాటు సీజనల్ వచ్చే వ్యాపారాలను నిర్వహిస్తుంటాడు. కాగా శివ కుమార్ దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని ఎలాంటి లైసెన్స్, అనుమతులు లేకుండా తన ఇంట్లో అక్రమంగా వివిధ రకాల రూ.1.50 లక్షల విలువ చేసే బాణాసంచాలను నిలువ చేశాడు. విశ్వసనీయమైన సమాచారం అందుకున్న దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు మీర్‌చౌక్ పోలీసులతో కలిసి ఈ నెల 5న శివ కుమార్ ఇంటిపై దాడులు నిర్వహించారు. బాణాసంచాను స్వాధీనం చేసుకొని శివ కుమార్‌ను అరెస్ట్ చేశారు.

లలితా త్రిపురసుందరీ.. నమోస్తుతే

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు, చండీ హోమాలు నిర్వహించారు. నాలుగో రోజు అమ్మవారు లలితా త్రిపురసుందరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలు, ఆలయాల్లో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


ఛత్రినాక లక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో.. చైర్మన్ మారెడ్డి దామోదర్‌రెడ్డి


అమ్మవారిని దర్శించుకుంటున్న శ్రీకాంత్‌చారి తదితరులు


ప్రత్యేక అలంకరణలో భాగ్యలక్ష్మి అమ్మవారు


లలితా త్రిపురసుందరిగా మీరాలంమండి అమ్మవారు


ఉప్పుగూడలో లలితా త్రిపురసుందరిగా అమ్మవారు


బషీర్‌బాగ్ కనకదుర్గ ఆలయంలో..తలసాని శ్రీనివాస్ యాదవ్


అన్నదాన కార్యక్రమంలో దేవర శ్రీనివాస్ తదితరులు


లాల్‌దర్వాజా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి


పూజల్లో చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, సీనియర్ బీజేపీ నాయకుడు శివరత్నం


దుర్గానగర్‌లో.. బీఆర్‌ఎస్ కార్వాన్ అసెంబ్లీ యూత్ ప్రెసిటెంట్ మంగి కిశోర్‌కుమార్


కనకదుర్గ ఆలయంలో.. టీపీసీసీ కార్యదర్శి మనిలాల్‌షా


గుడిమల్కాపూర్ దుర్గామాత ఆలయంలో..


వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్


గుడిమల్కాపూర్‌లో అమ్మవారి పల్లకీ సేవ

‘ఉద్యమకారులను గుర్తించి ప్రోత్సహించాలి’

చాంద్రాయణగుట్ట: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి ప్రోత్సాహం కల్పించాలని బీజేపీ సీనియర్ నాయకుడు ధరంకార్ రాజేందర్ జీ కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..ఉద్యమ సమయంలో సున్నితమైన పాతబస్తీలో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. తాను సైతం పలుమార్లు అరెస్ట్ అయ్యానని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యమకారులను గుర్తించి 300 గజాల స్థలం, నెలకు రూ.25 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. అప్పుడే ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కినట్లవుతుందన్నారు.

12న పురానాపూల్ గణేష్ ఘాట్‌లో రావణ్ దాహన్


రాజేందర్ పర్షాద్ జైస్వాల్

జియాగూడ: విజయదశమి సీమోలంగన్ దసరా బతుకమ్మ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణ్ దాహన్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తామని స్వతంత్ర్య సమరయోధుడు దివంగత కుందన్‌లాల్ జైసావల్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ రాజేందర్ పర్షాద్ జైస్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..76 ఏళ్ల నుంచి వేడుకలు కొనసాగిస్తున్నామన్నారు. జియాగూడ డోర్ సమాజ్ నుంచి వివిధ స్వాతంత్ర్య పోరాట యోధుల వేషధారణలో ఊరేగింపు, బతుకమ్మలతో మహిళలు పురానాపూల్ గణేష్‌ఘాట్‌కు చేరుకుంటారని వారికి స్వాగతం పలుకుతామని, అనంతరం రావణ్ దాహన్ కార్యక్రమం ఉంటుందన్నారు.

మెట్టు సాయి కుమార్‌కు సత్కారం



నాంపల్లి: రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్ సీతారామ్‌భాగ్‌లోని రామచంద్రజీ హనుమాన్ ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. హనుమాన్‌జీని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ సాయికుమార్‌కు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నేతలు సంజు, పాండు, శ్రీనివాస్, ఏ బ్లాక్ అధ్యక్షుడు జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగానంద్‌పై చర్యలు తీసుకోవాలి


అదనపు డీసీపీకు ఫిర్యాదు చేస్తున్న మసీదు నిర్వహణ కమిటీ ప్రతినిధులు

గోల్కొండ: మహ్మద్ ప్రవక్తను కించపరిచే విధంగా మాట్లాడిన దాసన్ దేవీ ఆలయానికి చెందిన యతీ నర్సింగానంద్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్వాన్ నియోజకవర్గానికి చెందిన వివిధ మజీదు నిర్వహణ కమిటీ వారు కోరారు. ఈ మేరకు కార్వా మసీదు అధ్యక్షుడు అజీజ్‌ఖాన్ పటాన్ ఆధ్వర్యంలో మసీదుల నిర్వహణ కమిటీల వారు ఆదివారం సౌత్ వెస్ట్ జోన్ అదనపు డీసీపీ మహ్మద్ అశ్వాక్‌కు ఫిర్యాదు చేశారు. దేశంలో హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకు ఇటువంటి ప్రకటనలు నర్సింగానంద్ అవివేకానికి నిదర్శనం అని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. గోల్కొండ, కార్వాన్, లంగర్‌హౌస్, టోలిచౌకీ, నానల్‌నగర్ డివిజన్‌లకు చెందిన జామా మసీదు నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విజయ దశమి



అబిడ్స్/గోల్కొండ: ఆర్‌ఎస్‌ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) గోల్కొండ బాగ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయ దశమి మహోత్సవ్ వేడుకలు నిర్వహించారు. గోల్కొండ బాగ్, నాయకులు, స్వయం సేవకులు పద సంచాలన్ కార్యక్రమం చేపట్టారు. పాతబస్తీ కార్వాన్, తాళ్లగడ్డ, గుడిమల్కాపూర్ ప్రాంతాల్లో ఈ పద సంచాలన్ కార్యక్రమం కొనసాగింది. చివరగా జాంసింగ్ ఆలయంలో విజయదశమి వేడుకల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో రిటైర్డ్ ఇన్‌కమ్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ వి.నర్సింహాచార్య, దక్షిణమధ్య ప్రచారక్ సుధీర్, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు ఆదిత్య సిరాసత్, అమర్నాథ్, వరుణ్‌రాజ్, రాజ్‌పాల్, దర్శన్, చక్రవర్తి, లక్ష్మీనారాయణ్, ఆదిత్య సూర్యవంశి, రాజ్‌పాల్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

సనాతన హైందవ ధర్మాన్ని రక్షించుకోవాలి


మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

గన్‌ఫౌండ్రీ: సనాతన హైందవ ధర్మాన్ని రక్షించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో గ్లోబల్ హిందూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన మొబైల్ అప్లికేషన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా హిందూ సంస్థలను ఏకథాటిపైకి తీసుకురావడంలో మొబైల్ అప్లికేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సహకారం పెంచే విధంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గ్లోబల్ హిందూ ఫెడరేషన్ చైర్మన్ సిడి.చహావాన్, సుభాష్ అగర్వాల్, కమ్లేష్ మహాజ్, బంగారయ్య శర్మ, జిగ్నేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో సండే..సందడి



చార్మినార్: చార్మినార్ తదితర పర్యాటక ప్రాంతాలన్నీ ఆదివారం పర్యాటకులతో సందడిగా మారాయి. విద్యా సంస్థలకు సెలవు రోజులు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ సందర్శనకు రావడంతో ఆదివారం పరిసరాలన్నీ సందర్శకులతో కిక్కిరిసిపోయాయి. నడకకు కూడా దారి దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. చిరువ్యాపారాలు జోరుగా కొనసాగాయి. గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. చార్మినార్ కట్టడంతో పాటు మక్కా మసీదు,లాడ్‌బజార్, చౌమహల్లా ప్యాలెస్,సాలార్‌జంగ్ మ్యూజియం తదితర పర్యాటక ప్రాంతాలన్నీ సందర్శకులతో కళకళలాడాయి.

13న నూతన కమిటీ ఎన్నిక

నాంపల్లి: సుబై జమాయత్ అహ్లే హదీస్ తెలంగాణ కమిటీ ఎన్నికలు ఈ నెల 13న ఉదయం 9 గంటలకు లంగర్‌హౌస్‌లోని మసీద్–ఏ–మహ్మదీయలో జరుగుతాయని అడ్‌హక్ కమిటీ కన్వీనర్ సాలేహ్ మెహిదీ అల్‌యాఫ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు చెందిన సభ్యులు ఎలక్షన్‌కు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆధార్‌కార్డును వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని, ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

గోల్కొండలో శాంతి ర్యాలీ



గోల్కొండ: మహ్మద్ ప్రవక్తను అవమాన పరిచేలా యతీ నర్సింగానంద్ ఇచ్చిన ప్రకటనను నిరసిస్తూ గోల్కొండలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. అఖిల భారత కీరత్ కమిటీ అధ్యక్షుడు, కుతుబ్‌షాహీ ఈద్గా ఖతీబ్ మౌలానా కారీ సయ్యద్ మతీన్ ఆలీషా ఖాద్రీ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ బంజారి దర్వాజ వద్ద గల కుతుబ్‌షాహీ ఈద్గా గేటు నుంచి రిసాల బజార్ గుండా గోల్కొండ కోట వరకు సాగింది. ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి ప్రకటనలు దేశంలో అస్థిరత పెంచేందుకు దోహదపడే ప్రమాదం ఉందన్నారు. ఈ శాంతి ర్యాలీలో పాషాభాయ్, షకీల్ అలీఖాన్ తదితరులున్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం


విశ్వనాథ్‌ను సత్కరిస్తున్న ఏఐసీసీ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్

అఫ్జల్‌గంజ్: ఇందిరమ్మ రాజ్యంలోనే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొనసాగుతుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నగరానికి వచ్చిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి విశ్వనాథ్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్మల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మూసీ సుందరీకరణతో కోట్లాది మందికి లాభం చేకూరుతుందన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



అబిడ్స్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని అబిడ్స్ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఒక వ్యక్తి మృతదేహం పడి ఉండడంతో స్థానిక డ్యూటీలో ఉన్న పోలీసులు స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురికి తరలించారు. గత నెల 21న మృతదేహాన్ని స్వాధీన పర్చుకున్నామని, ఎవరికైనా అతని సమాచారం తెలిస్తే అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. 5.2 అడుగుల ఎత్తు, 30 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉంటుందని తెలిపారు. ఈ కేసును అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.